విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శనివారం 16 ఆగష్టు 2025

# ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం దేశానికి దిశానిర్దేశం
- మోదీ నాయకత్వంలో భారత్ గ్లోబల్ స్థాయిలో ప్రతిష్ఠ పెరిగింది
- కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా పయనం
- మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, సత్య కుమార్ యాదవ్ - సమగ్ర అభివృద్ధికి నాలుగు స్తంభాలు
- ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబుపవన్ కళ్యాణ్ ద్వంద నాయకత్వం ప్రజా సంక్షేమానికి అంకితం -
- చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి
- ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి విశేష కృషి.-హరీష్ బాబు.



ధర్మవరం, ఆగష్టు 15 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ధర్మవరం బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, దేశాన్ని సుస్థిర అభివృద్ధి దిశగా నడిపిస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంను ప్రత్యేకంగా ప్రస్తావించారు. మోదీ మూడు పదవీకాలాల్లో భారత్ గ్లోబల్ స్థాయిలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించిందని, ఆర్థిక సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామాజిక సంక్షేమ పథకాల ద్వారా సాధారణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. జన్ ధన్ యోజన, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల పథకం, జల్ జీవన్ మిషన్, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, వందే భారత్ రైళ్లు వంటి అనేక పథకాల ద్వారా మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించారని ఆయన వివరించారు. రక్షణ రంగంలో స్వావలంబన, ఉగ్రవాదంపై కఠిన చర్యలు, అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రతిష్ట పెరగడం ఇవన్నీ నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వానికి నిదర్శనమని హరీష్ బాబు గారు స్పష్టం చేశారు.అదేవిధంగా, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లా ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని హరీష్ బాబు వివరించారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అడబిడ్డ నిధి ద్వారా నెలకు ₹1,500 ఆర్థిక సాయం, తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు ₹15,000 సహాయం, అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు సంవత్సరానికి ₹20,000 సాయం, మత్స్యకారులకు ₹20,000 మత్స్యకార భరోసా, ఎన్టిఆర్ భరోసా పెన్షన్ పథకం, అన్నా కాంటీన్లు వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించి అమలు చేస్తోందని చెప్పారు.

ఇలాంటి సంక్షేమ పథకాలతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి, పరిశ్రమలు, పెట్టుబడులు, కొత్త ఉద్యోగావకాశాల సృష్టి దిశగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లా ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతుందని, రాష్ట్ర అభివృద్ధి%–%ప్రజా సంక్షేమం అనే ద్వంద ప్రయోజనాల వైపు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా, కేంద్రం సహకారంతో ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధి మార్గంలో ముందుకు నడుస్తోంది అని పేర్కొన్నారు. అనంతరం ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడుతూ, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో మన నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోంది. వైద్య సేవల విస్తరణ కోసం కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణ, చేనేత వృత్తిదారుల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు, తాగునీరు మరియు డ్రైనేజీ సమస్యల పరిష్కారం, గ్రామీణ ప్రాంతాల రహదారి సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై మంత్రి ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమాలు జరుగుతున్నాయి అని ఆయన వివరించారు. చివరగా, ధర్మవరం ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారతదేశ అభివృద్ధికి కేంద్రంలో మోదీ నాయకత్వం, రాష్ట్రంలో చంద్రబాబు మరియు పవన్ కళ్యాణ్ పరిపాలన, మన నియోజకవర్గంలో సత్య కుమార్ యాదవ్ కృషి %–% ఈ నాలుగు కలిసివచ్చినప్పుడు మాత్రమే సమగ్రాభివృద్ధి సాధ్యం అవుతుంది అని హరీష్ బాబు తెలిపారు. అదేవిధంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలు దేశభక్తితో, సేవా భావంతో ముందుకు సాగి భారతదేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

అనంతరం గుడ్డి భావి వీధిలో జూటూరు వెంకటేష్ ఆహ్వానం మేరకు, మునిసిపల్ స్కూల్‌లో జెండా ఆవిష్కరించి విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, మైనార్టీ నాయకులు నబి రసూల్, జమీర్, అంబటి సతీష్, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, చిన్న లింగమయ్య, గంగాధర్, సోమ్లా నాయక్, మహిళ నాయకురాలు రాధమ్మ, నాగరత్నమ్మ, భాను, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, ఆగష్టు 15 (అనంత ప్రభ)

79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి హాజరై జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర ఎంతో మంది మహనీయుల త్యాగాలతో లభించినది. ఆ మహనీయుల అడుగుజాడల్లో మనమందరము నడిచి, దేశ కీర్తిని ప్రపంచ దేశాలలో ఉన్నతంగా ఉండేందుకు పాటుపడాలని కోరారు. ముఖ్యంగా యువత దేశ భక్తి శ్రద్ధలతో ముందుకు పోవాలని పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి లో ముందుకు పోతున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం లో రాష్ట్రం పునరాభివృద్ధి చెందుతుందన్నారు. పేదల కు సంక్షేమ కార్యక్రమాలే గాకుండా రాజ్యాంగ హక్కులు సమానంగా కూటమి ప్రభుత్వ పాలనలో అందుతున్నాయని తెలిపారు.

అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలో లో విద్యా, క్రీడలు మరియు ఇతర రంగాలలో ప్రతిభ చాటుకున్న విద్యార్థులకు నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , ఎడి సిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి పసపల శ్రీరామ్ రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు.

బుక్కరాయసముద్రం సింగిల్ విండో చైర్మన్ కేసన్న మండల స్థాయి అధికారులు,మండల ఎంపీపీ దాసరి సునీత ,మండల కన్వీనర్ అశోక్ సీనియర్ నాయకులు నారాయణస్వామి ,రవీంద్ర ,ఓబులపతి , ఇతర కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారునత్వం, అభివృద్ధితో నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూరు కేజీబీవీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- అద్భుతంగా ఆత్మకూరులో 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు
- స్వాతంత్ర సమరయోధులను ఆశయాలే ఆదర్శం
- దేశభక్తి గీతాలు, కళ నృత్యాలతో అలరించిన చిన్నారులు






ఆత్మకూరు, ఆగష్టు 15 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో శుక్రవారం రోజున ఉదయం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల ను విద్యార్థినిలు టీచర్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) పాఠశాల చైర్మన్, హాజరయ్యారు. ఈ సందర్భంగా పా-ఠశాల ప్రిన్సిపల్ లీమారోస్ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల లోని విద్యార్థినీలు జాతీయ గీతాలు మరియు సాంస్కృతిక కళా నృత్యాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన దేశాన్ని 200 సంవత్సరాల పాటు పరిపాలించిన బ్రిటిష్ వారు దేశ సంపదను కొల్లగొట్టి భారతీయులను బానిసలుగా చేసి ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి అరాచకాల ను సృష్టించిన బ్రిటిష్ వారిని... మన దేశం నుండి పార ద్రోలడం కోసం బ్రిటిష్ వారు నుండి విముక్తి పొందడం కోసం నాడు మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, లాంటి ఎందరో మహానుభావులు స్వాతంత్రం కోసం తన ప్రాణాలు అర్పించారని దేశ స్వాతంత్ర పోరాటంలో అమరులైన వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలే ఆదర్శంగా తీసుకొని దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీమ-రోస్, కేజీబీవీ టీచర్స్, పాఠశాల చైర్మన్ లత, మరియు విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు పాల్గొని 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు

## పోరాటయోధుడు కామ్రేడ్ పెద్దకోట్ల నారాయణస్వామి

యాడికి, ఆగష్టు 15 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో కామ్రేడ్ పెద్దకోట నారాయణస్వామి 35వ వర్ధంతి సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు, కాలనీవాసులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సిపిఐ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జుటూరు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ కామ్రేడ్ పెద్దకోట్ల నారాయణస్వామి సాధారణ చేనేత కుటుంబంలో జన్మించి సిపిఐ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని నిరుపేద బడుగు బలహీన వర్గాలు చేనేత కార్మికుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. సిపిఐ పార్టీ పిలుపు అందుకొని పేదల పక్షాన నిలబడి రైతాంగ ,చేనేత కార్మిక సమస్యలు కార్మిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడంలో వికే ఆదినారాయణ రెడ్డి, వెంగమ నాయుడు, పుల్లారెడ్డి, అశ్వర్థ నారాయణరెడ్డిలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. కామ్రేడ్ నారాయణస్వామి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి




వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న, బాల చౌడయ్య, రామయ్య, పల్లా కృష్ణమూర్తి, నబి రసూల్, చారు ఆంజనేయులు, పుట్లూరు నరసింహులు, వెంకటస్వామి, రమణ, చట్టా రాము, మహేష్ ఆచారి, లక్ష్మీనారాయణ, సురేష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు

## అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

అనంతపురం, ఆగష్టు15 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు అర్బన్ బ్యాంకు చైర్మన్ జెయల్.మురళి 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జెఎల్ మురళీధర్ గారు ఈరోజు నగరంలోని సుభాష్ రోడ్ నందు గల స్థానిక శ్రీకృష్ణదేవరాయ భవన్ నందు అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి బ్యాంకు చేర్మన్ డాక్టర్ జే ఎల్ .మురళీధర్ గారు పాల్గొని జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎంతోమంది మహనీయుల తమ జీవితాల ప్రాణ త్యాగాల ఫలమే నేటి స్వేచ్ఛ స్వతంత్ర భారతదేశం అని భారత స్వతంత్ర ఉద్యమంలో సహకార సంఘాల ఎంతో దోహదపడ్డాయని దేశ ప్రజల ఆర్థిక వనరులను సహకార సంఘాలు సంఘటితం చేశాయని, భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర గణనీయమని అనంతపురం అర్బన్ కో-



ఆపరేటివ్ స్వాతంత్రం పూర్వమే ఏర్పడి నేటికీ బ్యాంకింగ్ కార్యకలాపం నిర్వహిస్తూ జాతీయ బ్యాంకులో ధీటుగా జిల్లాలో నిర్వహిస్తోందని అనంత ప్రజల ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని ఆయన తెలిపారు .

ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు వి.జి.సుబ్రహ్మణ్యం , మాగిశెట్టి చంద్ర శేఖర్, డైరెక్టర్లు సుంకర రమేష్, కృష్ణకుమార్,గోల్డ్ భాషా,చింతా భాస్కర్,వడ్డే వెంకటాద్రి,రమణయ్య,రోళ్ల భాస్కర్, రామాంజనే-యులు,అనిల్ నాయుడు,సీఈఓ విజయ్ భాస్కర్ మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## స్త్రీశక్తి పథకం మహిళల గర్వకారణం - వడ్డే సిమెంట్ పోలన్న

అనంతపురం, ఆగష్టు15 (అనంత ప్రభ)


అనంతపురం ఈరోజు ఆర్టీసీ బస్టాండ్నందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఈరోజు నుండి అములు చేయుచున కార్యక్రమం లో జిల్లా మంత్రులు యమ్.యల్.ఏ.మరియు కార్యకర్తలు పాలుగోన్నా ఈ ఆవరణంలో స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్టీసీ రాయలసీమ జోనల్ చైర్మన్ పూల నాగరాజు,అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టం వెంకటేష్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న మాట్లాడుతూ, “మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. గతంలోనే గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేసి, డ్వాక్రా పథకాల ద్వారా వేలాది మహిళలకు రుణాలు మంజూరు చేసింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళ ఉచితంగా బస్సు ప్రయాణం చేయాలని ‘సూపర్ సిక్స్’ వాగ్దానంలో భాగంగా ప్రకటించిన ఈ పథకం



అమలు చేయడం ద్వారా మాట నిలబెట్టుకుంది” అన్నారు.

అలాగే ఆయన, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమన్వయంతో పలు రంగాల్లో వేగవంతమైన పురోగతి సాధిస్తున్నారని తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, విద్య, వైద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాలలో చేపట్టిన కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశం వైపు తీసుకెళ్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో కృషి చేస్తున్న సీఎం నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నెమలి ఈకలతో శ్రీ వాసవి మాతకు ప్రత్యేక అలంకరణ



యాడికి, ఆగష్టు 15 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి మాతకు ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం మొదలైన ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వాసవి మాతకు నెమలి అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించడం అనేది ఒక సాంప్రదాయ ఆచారం, శ్రీ వాసవి మాత విగ్రహాన్ని నెమలి ఈకలతో, రకరకాల పుష్పాలతో ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం కుంకుమార్చన లలితా సహస్రనామావళి మణిద్వీప వర్ణన రథోత్సవం మహా మంగళహారతి మొదలైన కార్యక్రమాలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలన్నీ యాడికి ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు

## యాడికిలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





యాడికి, ఆగష్టు 15 (అనంత ప్రభ)

79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను యాడికి మండలం అంతట ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలను రంగురంగు జెండాలతో శోభాయమానంగా తీర్చిదిద్దుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, పోలీస్ స్టేషన్లో సీఐ ఈరన్న, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, యాడికి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పండు అనురాధ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శశికళ, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు

## ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న అధికారులు





యాడికి, ఆగష్టు 15 (అనంత ప్రభ)

79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాలను యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, యాడికి మండలంలోని డిఆర్డిఏ వెలుగు శాఖలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న వై సుధాకర్ రావు, నిట్టూరు మరియు చందన గ్రామం సర్వేయర్లుగా విధులు నిర్వహిస్తున్న మౌలాలి, రాజశేఖర్ లను ఉత్తమ సేవా అవార్డులకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా వారు అనంతపురంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవ పురస్కారాలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ చేతులమీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను అందుకున్నారు

## శ్రీ విశాలాక్షి ఖాదీ భండార్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



యాడికి, ఆగష్టు 15 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డునందు ఉన్న శ్రీ విశాలాక్షి ఖాది భండార్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విశాలాక్షి ఖాదీ సిల్క్ గ్రామీణ సంస్థ సెక్రెటరీ గుండా నారాయణస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాస్టర్ వీవర్ లింగం చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా గుండా నారాయణ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వార్థం వీడి న్యాయం ధర్మంతో దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన మహానుభావులను స్మరించుకొని నివాళులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతా ఓబుల కొండయ్య, షణ్ముఖ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, శ్రీనివాసులు గౌడ్, కుండా లక్ష్మీనారాయణ, ప్రసాద్, ఓబులేష్, తిరుమలేష్, హేమ, రాఘవరెడ్డి,సురేష్, మహేష్, పరమేష్, చోడా తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య



యాడికి, ఆగష్టు 15 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని సరస్వతీ విద్యా మందిరం నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వేలూరు రంగయ్య మాట్లాడుతూ మనకు స్వాతంత్రాన్ని సాధించి పెట్టిన వీరుల త్యాగాలను ఎన్నటికీ మరువకూడదని, దేశ నిర్మాణం కోసం మనమందరం కలిసికట్టుగా నిజాయితీగా కృషి చేయాలని తెలిపారు. దేశభక్తుల వేషధారణతో విద్యార్థులు విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో విధుల్లో పునరంకితమై ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దాం



అనంతపురం, ఆగష్టు 15 (అనంత ప్రభ)

దేశం కోసం పాటుపడినస్వాతంత్ర సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమై ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆయన శుక్రవారం జిల్లా స్పెషల్ బ్రాంచి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సిబ్బందికి స్వీట్లు పంచి స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్రిటీష్ దాస్యశృంఖలాల నుంచీ భారతావని స్వేచ్ఛావాయువులు పీల్చినప్పటి నుండీ నేటి వరకు ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూసేలా అన్ని రంగాల్లో ఎదగడం జాతి యావత్తు గర్వించదగ్గ విషయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం సాధించిన ఘనత మనకే దక్కుతుందన్నారు. స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులను గుర్తు చేసుకుని... వారి ఆశయాలను ఆదర్శంగా చేసుకుని విధుల్లో నిర్వహిద్దామన్నారు. దేశభక్తి భావాన్ని చాటుతూ భావితరాలు ఆ దిశగా నడిచేలా సమిష్టి కృషి చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, ఎస్సైలు లోకనాథ్ చౌదరి, వెంకటక్రిష్ణ, షఫీ మరియు జిల్లా స్పెషల్ బ్రాంచి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) నగర అధ్యక్షులుగా... చెరుకూరి రామాంజనేయులు




అనంతపురం, ఆగష్టు15 (అనంత ప్రభ)

ప్రెషక్లబ్ నందు జర్నలిజం వృత్తిలో గత 19 సంవత్సరాలుగా ఎనలేని సేవలు అందించిన చెరుకూరి రామాంజనేయులు ను జాప్ రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు శుక్రవారం గుర్తించి జాప్ అసోసియేషన్ నిర్ణయం మేరకు నగర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి, జాప్ జిల్లా అధ్యక్షుడు బండి భాస్కర్ రెడ్డి లు నూతనంగా ఎంపికైన రామాంజనేయులకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు మాట్లాడుతూ అనంతనగరంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై శక్తివంచన లేకుండా పోరాటాలు చేస్తానని, నగర జర్నలిస్టు అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం రేయి పగలు పాటుపడతానని, జాప్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి జాప్ అసోసియేషన్ నుండి పూర్తి అండదండగా నిలిచి అన్ని విధాల అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎక్కడైనా అన్యాయంగా జర్నలిస్టులపై దాడులు జరిగిన వారికి జాప్ ఎప్పుడూ అండదండగా ఉంటుందని తెలియజేస్తున్నాము. ప్రభుత్వం నుండి అందే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అందేందుకు జాప్ తరఫున కృషి చేస్తామని తెలియజేస్తున్నాము. నగర అధ్యక్షునితో పాటు నగర ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున, కార్యదర్శిగా కుంచపు భాస్కర్, సహాయ కార్యదర్శిగా ఎనుముల కుల్లాయప్ప, కోశాధికారిగా సీ. హరికృష్ణ లను ఎంపిక చేశారు.

## విజన్ హైస్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







యాడికి, ఆగష్టు 15 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్ నందు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. మొదటగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని స్వతంత్ర భారతావని కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు పడిన కష్టాలను మరియు భారతదేశంను సురక్షిత స్థానములో నిలపడం కోసం అనునిత్యం రక్షణ కల్పిస్తున్న భారత రక్షణ రంగం మరియు శాస్త్ర సాంకేతిక రంగాల గురించి వివరిస్తూ, విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణ కొరకు సలహాలు సూచనలిచ్చారు. అనంతరం విద్యార్థులచే దేశ భక్తి గీతాలు, నృత్యాలు, స్కిట్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం అమర్, కొత్త రాయుడు, శేఖర్, కోటి, శీనా, ప్రసాద్, అనిల్, నాయుడు, ఖదీర్, లత, లక్ష్మి, నాజియా, పుష్ప, మౌనిక, మాధవి, మీనా, దివ్య, శారదా, జాహ్నవి, భానుబి, యశోద, తహ్రూన్, హేమ, శోభ , విజయలక్ష్మి, వరలక్ష్మి, శమీమ్, గైబున్నిసా, సుగుణ, అనిత, లావణ్య, సలీమ, పూజిత, షహీన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఉరవకొండ, ఆగష్టు 15 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోశుక్రవారం ఉదయం 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉరవకొండ పోలీస్ స్టేషన్ పై సీఐ మహానంది, ఎస్సై జనార్దన్ నాయుడు త్రివర్ణ పతాకం ఎగరవేశారు. ఉరవకొండ ఐటిఐ కళాశాలపై ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్, పంచాయతీ కార్యాలయం పై సర్పంచి లలిత, కార్యదర్శి గౌస్ మహమ్మద్, గురుకుల పాఠశాల పై ప్రిన్సిపాల్,జ్ఞాన ప్రసన్న దేవి,తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై మండల కన్వీనర్ విజయభాస్కర్, వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం పై వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్ గౌడ్, గాంధీ హాస్టల్ పై కమిటీ మెంబర్ గోపాల్, ప్రభుత్వ ఆసుపత్రి పై వైద్యాధికారి చౌదరి, సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం పై ఎస్ డబ్ల్యూ ఓ రామ్మోహన్, ఎస్సీ హాస్టల్ పై వార్డెన్ జగన్నాథ్, జూనియర్ కళాశాలపై ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఎక్సైజ్ కార్యాలయం పై సీఐ రవిచంద్ర, వై రామాపురం హైస్కూల్ పై హెచ్ఎం, ఎం జానకి, ఉరవకొండ గవిమఠంపై సహాయ కమిషనర్ మేనేజర్, కే రాణి, గ్రంథాలయం పై గ్రంథాలయఅధికారి వై, ప్రతాప్ రెడ్డి, ఐసిడిఎస్ కార్యాలయం పై సిడిపిఓ డాక్టర్ శ్రీదేవి, ఏ సి డి పి ఓ ఎల్లమ్మ, ఉరవకొండట్రాన్స్కో ఏ ఈ గురుమూర్తి, వ్యవసాయ కార్యాలయం పై వ్యవసాయ అధికారి రామకృష్ణ, సిపిఎం కార్యాలయం పై కార్యదర్శి మధుసూదన్ నాయుడు, సిపిఐ కార్యాలయంపై సుల్తాన్,వివిధ కార్యాలయాలపై త్రివర్ణ పథకం ఎగరవేశారు. యూకేడిఫోటో రైట్ అప్. జెండా ఎగురవేస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు. 2,గాంధీ హాస్టల్ వద్ద జెండా ఎగిరి వేస్తున్న దృశ్యం

## పి.నారాయణపురం సచివాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కూడేరు, ఆగష్టు 15 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని పి.నారాయణపురం గ్రామ సచివాలయంలో నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ పంచాయతీ సర్పంచ్ కుమ్మతి.హనుమంతరెడ్డి గారు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేసి ఈ గ్రామసభలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ విద్యుత్ సౌకర్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేయనున్నట్లు తెలియజేశారు. ఈ గ్రామ సభలో గ్రామ ప్రజలు, పెద్దలు పి.ముత్యాలరెడ్డి,ఓబులపతి,పోతులూరి తదితరులు,పంచాయతి కార్యదర్శి టి.లక్ష్మి కాంతమ్మ,సచివాలయం సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. సర్పంచ్ పారిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఎంఎం హళ్లి గ్రామానికి చెందిన జింకల అక్కులన్న, బోయ అభిషేక్ కుమార్‌లు పోలీసు శాఖలో ఉద్యోగం సాధించిన సందర్భంగా సన్మానించి ట్రాలీ సూట్‌కేసులు కూడా బహుకరించారు.

## దేశ భక్తి చాటుకున్న సమాజ సేవకుడు కృష్ణ



అనంతపురం, ఆగష్టు 15 (అనంత ప్రభ)

అనంతపురం మన అనంతపురం కు చెందిన చౌడకి కృష్ణ ప్రజా సేవ మరియు సోషల్ సర్వీస్ మరియు ఎన్నో సమాజ సేవలో ఉన్న కృష్ణ ఈరోజు విజయవాడ తమ కార్యాలయం నందు తమ దేశ భక్తి చాటుతూ ఈరోజు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి మరియు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు హార్ఘర్తిరంగా కార్యక్రమంలో భాగంగా విజయవాడ మా కార్యాలయం లో జాతీయ జెండాను ఎగురవేశాను. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరడం మనకే కాదు.. మన దేశానికి గర్వకారణం. దేశభక్తిని చాటేలా ప్రజలంతా జాతీయ జెండాను ఎగరవేస్తూ సెల్ఫీలు తీసుకుని హర్‌ఘర్‌తిరంగా వెబ్‌సైట్‌లో అప్ లోడ్ చేయాల్సిందిగాచౌడకి కృష్ణ పత్రిక ముంకంగా కోరుతున్నాను

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



ఆత్మకూరు, ఆగష్టు 15 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానములో శుక్రవారం రోజున ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ కార్యనిర్వహణాధికారి బి. బాబు ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు , ఆలయ సిబ్బంది , భక్తులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని జెండా వందనం , జాతీయ గీతాన్ని ఆలపించి , స్వతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు

## పీసీ ప్యాపిలి ఫీల్డ్ అసిస్టెంట్ కుఉత్తమ సేవా అవార్డు



ఉరవకొండ, ఆగష్టు 15 (అనంత ప్రభ)

నియోజకవర్గ పరిధిలోని పీసీ ప్యాపిలి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ డి ,రజాక్ కుఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. మెరుగైన సేవాలు అందించారని, 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం జరిగిన, స్వతంత్ర దినోత్సవ వేడుకులలో పీసీ ప్యాపిలి ఫీల్డ్ అసిస్టెంట్ రజాక్,రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య, పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఎస్పీ జగదీష్ తో కలిసి అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ డి, రజాక్ మాట్లాడుతూ మండలంలో ఉన్న అధికారులు, స్థానిక నాయకులు తనకు అవార్డు రావడానికి సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ శక్తి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభం



ఉరవకొండ, ఆగష్టు 15 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోఏపీఎస్ఆర్టీసీ బస్టాండులో శుక్రవారం సాయంత్రం శ్రీ శక్తి పథకం ఉచిత ప్రయాణం టిడిపి నాయకులు ప్రారంభించారు ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఈ పథకంలో ఈ పథకంలో బాలికలు మహిళలు వయోపరిమితి లేకుండా ప్రయాణించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ విజయభాస్కర్ ,మాజీ మార్కెట్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, మాజీ ఎంపీపీ సంకరత్నమ్మ , ఉరవకొండ జనసేన పార్టీ ఇంచార్జ్ గౌతమ్ కుమార్, టిడిపి నాయకులు తిమ్మప్ప, నాగరాజు, గోవిందు, సినిమా రామాంజనేయులు , మహిళా నాయకురాలు దేవమ్మ ,గంగమ్మ,టిడిపి నాయకులు కార్యకర్తలు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



యాడికి, ఆగష్టు 15 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ స్వాతంత్ర దినోత్సవం గురించి, ఇందుకోసం ఎంతో మంది మహనీయులు ప్రాణాలు అర్పించారో ఆశ్రమంలోని వారికి తెలియజేస్తూ, స్వాతంత్ర సమర యోధుల్ని జ్ఞాపకం చేసుకున్నారు. అనంతరము జాతీయ పతాకాన్ని సీఐ ఈరన్న ఎగురవేసి, ఆశ్రమంలోని వారికి స్వీట్లు పంచిపెట్టారు. అగాపే ఆశ్రమంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా జరుపుకోవడం మాకెంతో సంతోషకరమని ఆశ్రమంలోని వారు, ఫౌండర్ ప్రసాద్ వారి కుటుంబము భావించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న మల్లీశ్వరిని పరామర్శించిన సిపిఐ నాయకులు



ఉరవకొండ, ఆగష్టు 15 (అనంత ప్రభ)
నియోజకవర్గం సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు చిన్న హెూతురు శ్రీధర్ భార్య మల్లేశ్వరి అనారోగ్యంతో బాధపడుతున్నడంతో శుక్రవారం సిపిఐ పార్టీ నాయకులు చిన్న హెూతురు గ్రామానికి వెళ్లి ఆమెని పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జె. మల్లికార్జున మాట్లాడుతూ మల్లేశ్వరి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మల్లేశ్వరి మామ ఓబయ్య, భర్త శ్రీధర్ తో పాటు వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా కమ్యూనిస్టు పార్టీలో చూరకైన పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ ఉరవకొండ మండల కార్యదర్శి సుల్తాన్, సీనియర్ నాయకులు గన్నే మల్లేష్, పురిడి తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## చోళ సముద్రం ఎంపీపీ స్కూల్ నందు ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కూడేరు, ఆగష్టు 15 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని చోళ సముద్రం ప్రాథమిక పాఠశాల నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి ముఖ్య అతిథులకు హాజరయ్యారు. దేశం స్వాతంత్రం కోసం పోరాటం చేసిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి వారిని స్మరించుకున్నారు. పాఠశాల నందు దేశభక్తి గీతాలతో అలరించిన చిన్నారులకు సర్పంచ్ వడ్డెరమాదేవి చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజప్ప, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## కూడేరు సచివాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుక



కూడేరు, ఆగష్టు 15 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం నందు శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశ స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి వారి ఆశాలని ఆదర్శంగా తీసుకుని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేష్ , బోయ అక్కులప్ప, శివ, సచివాలయ అధికారులు పంచాయతీ సెక్రెటరీ రమాదేవి, వీహెచ్ఏ లక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ రామేశ్వరి, గ్రామ సర్వే, వెటర్నరీ అసిస్టెంట్, మహిళా సంరక్షకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాడేపల్లి సెంట్రల్ ఆఫీస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



శింగనమల, ఆగష్టు 15 (అనంత ప్రభ)
తాడేపల్లి సెంట్రల్ ఆఫీస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు.
ముఖ్య అతిథిగా రాష్ట్ర సమన్వయకర్త శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీచిత్రపటానికి పూలమాల వేసి, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావులను స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా దేశాన్ని స్వేచ్ఛ, సమానత్వం, అభివృద్ధితో నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభకు గుర్తింపుగా ప్రశంసా పత్రం అందుకున్న గ్రేటు 2 అంగన్వాడి సూపర్వైజర్ పి ఉమాదేవి



తాడిపత్రి, ఆగష్టు 15 (అనంత ప్రభ)
తాడిపత్రి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆసుపత్రి పాలెం సెక్టార్ పరిధిలో గ్రేటు2 అంగన్వాడి సూపర్వైజర్ గా పని చేస్తున్న పి ఉమాదేవి గారికి ఉత్తమ ప్రతిభకు గుర్తింపుగా ఈరోజు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారి చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగినది

## ఉరవకొండలో ఘనంగా 79వ భారత స్వాతంత్ర దినోత్సవం



ఉరవకొండ, ఆగష్టు 15 (అనంత ప్రభ)
భారత్ మాతాకీ జై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పి వివిఎన్ మాధవ్ గారి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులు రాజేష్ గారి ఆదేశాల మేరకు ఈరోజు అనంతపురం జిల్లా ఉరవకొండలో 79వ భారత స్వాతంత్ర దినోత్సవం చాలా ఘనంగా జరపడం జరిగింది.
ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఉరవకొండ ఇంచార్జ్ మాదినేని లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు ధనుంజయ ఆచారి, జెట్టి గోపాల్, మాజీ మండలాధ్యక్షుడు మాలపాటి హరి, ఓబీసీ మోర్చా జిల్లా సోషల్ మీడియా బాలరాజు, భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు నాయకులు, పాల్గొనడం జరిగింది, ఎన్డీఏ కూటమి పాలనలో రాష్ట్రంలో సుపరిపాలన సస్యములుగా సాగుతున్నదని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల కోసం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రజల కోసం అన్ని విధాల పని చేస్తుందని వారు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మాధవ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెదేపా పార్టీ కార్యాలయం నందు ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఆత్మకూరు, ఆగష్టు 15 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎందరో మహ-నుభావుల త్యాగ ఫలమే స్వేచ్ఛ స్వతంత్ర మని స్వతంత్ర కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమర వీరులను స్మరిస్తూ 79 వ స్వాతంత్ర్య దినోత్సవం ఘన నియంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, రాష్ట్ర వయో వృద్ధుల చైర్మన్ గడుపుటి నారాయణ స్వామి, హిందూపురం పార్లమెంటరీ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి,గుజ్జుల కందుల ఓబులపతి,దాసు,పూల ఓబులపతి,కార్తిక్,అంకె ఆనంద్,మహేష్ రెడ్డి,బొమ్మయ్య, అక్కులన్న,రవి,వెంకటేష్ ముఖ్య టీడీపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సర్పంచుల్లో ఉత్తముడు. వ్యాసాపురం సీతారాముడు



ఉరవకొండ, ఆగష్టు 15 (అనంత ప్రభ)
మండల పరిధిలోని వ్యాసాపురం సర్పంచ్ సీతారాములు ఉత్తమ సర్పంచుగా ఎంపికైన సంగతి విధితమే. ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించి షాలు ఒక అప్పి పూలమాలలు వేసి మెమొంటోను బహుకరించారు. సర్పంచు సీతారాముల సేవలను పలువురు కొనియాడారు.
దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని, గ్రామ అభ్యుదయమే దేశాభ్యుదయం అని భావించి నా వ్యక్తి ఉత్తమ సర్పంచు సీతారాములు. ప్రజల తో మమేకమై వారి అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపే వ్యక్తి సర్పంచ్ సీతారాములు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. మంత్రి చొరవతో గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులు తెప్పించుకోవటంలో సీతారాములు దిట్ట. అరుదైన ఆయన సేవలకు ఢిల్లీలో పురస్కారం పొందటం గ్రామ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. గల్లీ నుంచి ఢిల్లీ దాకా వ్యాసాపురం పేరు, సర్పంచ్ పేరు మార్మోగడంతో గ్రామస్తులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

ఉరవకొండ , ఆగష్టు 15 (అనంత ప్రభ)
లత్తవరం గ్రామంలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గ్రామ పాఠశాల నందు పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప ఆధ్వర్యంలో పిల్లల సమక్షంలో వైస్ సర్పంచ్ వంకలపాటి లక్ష్మీ గారు త్రివర్ణ పతాకం ను ఎగరవేశారు. పిల్లలు దేశభక్తి గీతాలు ఆలపించారు. విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. మరియు లత్తవరం గ్రామ సచివాలయం నందు గ్రామ ఇన్ చార్జ్ రాఘవేంద్ర, ఏఎన్ఎంచంద్రకళ, గ్రామ వైస్ సర్పంచ్ వంకలపాటి లక్ష్మీ గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,పారిశుద్ధ్య సిబ్బంది, కూటమి ప్రభుత్వ వార్డు మెంబర్లు,ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు








కూడేరు, ఆగష్టు 15 (అనంత ప్రభ)
కూడేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాలలో మరియు మండల కేంద్రంలోని మండల తహశీల్దారు కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం, రైతు సేవా కేంద్రాలలో ఆయా శాఖ ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు, తెదేపా నాయకులు 79 వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేడు స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తాసిల్దార్ ఉదయ భాస్కర్, రీ సర్వే డిటి ప్రసాద్, అధ్యక్షతన రెవిన్యూ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులతో మండల కార్యాలయం నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, అలాగే ఎంపీడీవో కార్యాలయము నందు ఎంపీపీ నారాయణరెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో కుల్లాయి స్వామి వారి సిబ్బందితో జండా ఆవిష్కరణ జరిగినది, స్థానిక మండల పోలీస్ స్టేషన్ యందు సిఐ రాజు జెండా ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాలు కార్యాలయంలో ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది పాల్గొనగా, మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు టీచర్లు ఆయా పాఠశాల చైర్మన్లు వైస్ చైర్మన్లు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు, మండల కేంద్రంలోని ప్రైవేట్ పా-ఠశాలల్లో వివేకానంద స్కూల్, శ్రీ వాణి స్కూల్, సంగమేశ్వర స్కూల్, జాగృతి పాఠశాలలో విద్యార్థులతో సాంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేసి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. 79వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్వీట్లు పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎందరో త్యాగవీరుల పోరాట ఫలితం వల్లనే దేశ వ్యాప్తంగా నేటి స్వాతంత్ర్య సంబరాలు జరుపుకుంటున్నామని వారు కొనియాడారు, స్వాతంత్రం కోసం ఎన్నో ఏళ్లుగా ఆనాటి బ్రిటిష్ పాలకులపై మన భారతీయులు మహాత్మా గాంధీ,పండిట్ జవహర్ లాల్ నెహ్రూ,సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్
వంటి వారు ఎందరో దేశ నాయకులు ఎంతో శాంతి య-ుతంగా చేసిన పోరాటాలకు ఆంగ్లేయులు తలొగ్గి చివరకు బ్రిటిష్ అంతమొందించి దేశ స్వాతంత్రాన్ని సాధించుకోవడం జరిగిందని వారన్నారు.

## 79 స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్న నూర్ భాషా/(దూదేకుల) సేవా సంఘం సభ్యులు





తాడిపత్రి, ఆగష్టు 15 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా తాడపత్రి నియోజకవర్గం తాడిపత్ర. నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం. ప్రెసిడెంట్ : దూదేకుల కోటేగంటి హుస్సేన్ పీరా. సెక్రటరీ : వన్నూరప్ప గారి హుస్సేన్ పీరా. ట్రెజరరీ : గూడూరు మహబూబ్ సాహెబ్
గౌరవ అధ్యక్షులు :నేతాజీ దస్తగిరి. బి వి కుల్లాయప్ప. బాబా మహమ్మద్ అలీ, సంజప్ప. %+% నాగ పీరయ్య. నసురుద్దీన్. %ు%రజాక్. సంగం ఫక్రుద్దీన్. కోటి గంటి నబి రసూల్. సిలార్ దస్తగిరి. పెయింటర్ భాష. మెకానిక్ దస్తగిరి. కడియాల హాజీ. ఒడుగురు రఫీ. బాబయ్య. ఖాదర్ భాష. మెడికల్ షాప్ రఫీ. హుసేన్. హుస్సేన్. ఖాతాలప్ప. వన్నూరప్ప. లారీ కుల్లాయప్ప. కాలేషా.సీసాల దస్తగిరి. కుల్లాయి షరీఫ్. హాజీ భాయ్.నజీర్. వలి. కాటమయ్య. దస్తగిరి భాయ్. కలందర్.అబ్దుల్లా. మరియు కార్యవర్గ సభ్యులు ఈరోజు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకులను నూర్ భాషా/దూదేకుల సేవా సంఘం ఆఫీసు నందు ఘనంగా జరుపుకొన్నారు. మన జాతీయ నాయకులను స్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులందరూ పాల్గొనడం జరిగినది

## జాతీయ పతాకావిష్కరణ చేసిన వైస్ ఎంపీపీ నరసింహులు



శింగనమల, ఆగష్టు 15 (అనంత ప్రభ)
మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వైస్ ఎంపీపీ నరసింహులు జాతీయ పతాకావిష్కరణ చేసి.. జాతీయ గీతాలాపన చేశారు, అనంతరం ఎంపీడీఓ భాస్కర్. రాయల్ శింగనమల గ్రామ సర్పంచ్ నాగ మునెమ్మ. టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ. సింగిల్ విండో అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనారాయణ. టిడిపి సీనియర్ నాయకుడు గోరంట్ల మారుతి నాయుడు. సి వెంకటేష్. మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాసూలు చంద్రమోహన్. డిప్యూటీ ఎంపీడీఓ విజయ్ కుమార్. ఎంపీడీఓ కార్యాలయం పరిపాలన అధికారి నాగభూషణ్ రెడ్డి. ఏపీఓ భాగ్యలక్ష్మి. పంచాయతీ కార్యదర్శి తిప్పే స్వామి. తదితరులు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ ఉమా. మహిళా పోలీస్ శిల్ప. ఉపాధి హామీ సిబ్బంది. ఎంపీడీఓ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుమ్మేపల్లి లో ఘనంగా79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



శింగనమల, ఆగష్టు 15 (అనంత ప్రభ)
సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ దేగల లలితము మరియు దేగల కృష్ణమూర్తి జాతీయ జెండా పథకావిష్కరణ మరియు స్వతంత్ర సమరయోధులను నివాళులర్పించి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిడం జరిగింది. ఈ కార్యక్రమం లో సచివాలయ సెక్రెటరీలు లీలావతి శ్రీనివాసులు సచివాలయసిబ్బంది కళ్యాణి నాగార్జున రమేష్ మల్లికా నారాయణమ్మ ఫైజా ఉపాధ్యాయులు రవి అంగన్వాడి సిబ్బంది నాగలక్ష్మి జయప్రద తెలుగుదేశం నాయకులు దేగల శ్రీనివాసులు ఓబుళపతి లక్ష్మయ్య ఎర్రి స్వామి ఆదినారాయణ రెడ్డి గోవర్ధన్ రెడ్డి కమ్మర నారాయణస్వామి పెద్ద పుల్లయ్య మల్లికార్జున దేగల కిరణ్ కొయ్యగూర పెద్దన్న గ్రామస్తులు పాల్గొన్నారు

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి బి బొమ్మయ్య..



కళ్యాణ దుర్గం, ఆగష్టు 15 (అనంత ప్రభ)
అనంతపురంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారి చేతులమీదుగా థర్డ్ బెస్ట్ కంటినెంట్ ప్రైస్ పొందిన అనంతపురం జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అదేవిధంగా జిల్లా చీఫ్ కమిషనర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు సార్ గారికి అభినందనలు శుభాకాంక్షలు అని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి లక్ష్మం పల్లి బి బొమ్మయ్య పేర్కొన్నారు అదేవిధంగా క్యాంప్ ఇన్చార్జిగా వ్యవహరించిన డిటిసి ఎస్ విజయ్ కుమార్ ఎస్కార్ట్ ఉపాధ్యాయులు కమలాక్షి సాయి శ్రీ చంద్రశేఖర్ మలోబన్న ధనుంజయ అన్ని పా-ఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బొమ్మయ్య తెలియజేశారు

## "వైద్య ఆరోగ్య శాఖ శకటం కు అవార్డు "



అనంతపురం, ఆగష్టు 15 (అనంత ప్రభ)

79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పెరడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్య శాఖ ఏర్పాటు చేసిన శకటం కు మూడవ అవార్డు లభించింది ఈ అవార్డును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి , మరియు డెమో త్యాగరాజు, గంగాధర్ ఇతర సిబ్బంది అందుకున్నారు శకటం ద్వారా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందించే వైద్య సేవలు గూర్చి అవగాహన కలిగించింది , ప్రధానంగా ప్రభుత్వం ఇటీవల చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం, గూర్చి అవగాహన, తో పాటు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గూర్చి అవగాహన , ప్రస్తుత వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత,దోమలు నిర్మూలన వాటి వల్ల వచ్చే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గూర్చి అవగాహన అలాగే తల్లిపాల ప్రాముఖ్యత , సంక్రమిత,అసంక్రమిత వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన శకటం ద్వారా కల్పించడం జరిగింది

## ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం అందుకున్న దగ్గుపాటి అశ్రీత



అనంతపురం, ఆగష్టు 15 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు అనంతపురం పరేడ్ గ్రౌండ్ నందు కూటమి యమ్.యల్.ఏ.దగ్గుపాటి మరియు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నదగ్గుపాటి అశ్రీత

## కళ్యాణ దుర్గం లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...




కళ్యాణ దుర్గం, ఆగష్టు 15 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు కళ్యాణదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే సురేంద్రబాబు కార్యాలయం ప్రజావేదికలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున చౌదరి మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేశులు టి.ఆర్ తిప్పేస్వామి శర్మ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాపం పల్లి రామాంజనే-యులు మాజీ ప్రజా ప్రతినిధులు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు అదేవిధంగా గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక టిడిపి నాయకులు తో కలిసి మహిళా కౌన్సిలర్లు రాధికరాణి అచ్చుపల్లి అనిత తిప్పేస్వామి మాజీ కౌన్సిలర్ కోణంకి అమర బిందు తదితరులు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవనం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మార్కెట్ యార్డ్ చైర్మెన్..గోళ్ళ లక్ష్మీదేవి రమేష్ ఇతర పార్టీ సీనియర్ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అనంతపురం, ఆగష్టు 15 (అనంత ప్రభ)

స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవర-ణలో ఘనంగా నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొని, జెండా వందనం చేసి, అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ గారి విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ మన స్వాతంత్ర్య భారతం, మన స్వేచ్ఛా జీవనం ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం. ప్రజలందరూ ఆ మహనీయుల అడుగుజాడల్లో, వారి ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని, నిజమైన స్వేచ్ఛా భరతం కోసం, అభివృద్ధి చెందిన నవ భారతం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు.అనంతరం ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం క్రింద సిబ్బంది సేవలు గుర్తించి, ఉత్తమ సేవలు అందించిన 37 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శ్రీ శివశంకర్ గారు, పంచాయితీ రాజ్ డి.ఇ లు, కార్యాలయ పరిపాలనాధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## నా భర్త అత్తామామల వేధింపులతోనే... నేను ఆత్మహత్య చేసుకుంటున్నా..




కళ్యాణ దుర్గం, ఆగష్టు 15 (అనంత ప్రభ)

నా భర్త అత్తా మామల వేధింపులు తాళలేక పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేసిన కుల పెద్దల దగ్గరకు వెళ్లి నా న్యాయం జరగక పోవడంతో మూడు నెలలు గర్భిణీ అయిన శ్రావణి బలవన్మరణానికి పాల్పడింది కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన తలారి నాగరాజు రామాంజనమ్మల ల కుమార్తె శ్రావణి తన పుట్టినింట్లో ఫ్యాన్ కు చీరతోఉరేసుకుని చనిపోయే క్షణాల ముందు తన దీనగాధను ఫోన్లో వాయిస్ రికార్డ్ చేసి ఇక సెలవంటూఉరి వేసుకుంది ఫోన్ వాయిస్ రికార్డులు శ్రావణి చివరి మాటలు వింటున్న అందరికీ కంటనీళ్లు తెప్పిస్తున్నాయి ప్రభుత్వం అటు స్వచ్ఛంద సంస్థలు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల ఎన్ని విధాలుగా ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ ఏదో ఒకచోట ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి బాధిత కుటుంబ సభ్యుల వివరాల మేరకు మూడేళ్ల కిందట శ్రావణి కి ఇదే కళ్యాణదుర్గానికి చెందిన శ్రీనివాసులతో వివాహం జరిగింది మొదట ఆరు నెలలు పాటు అన్యోన్యంగా ఉంటున్న భార్య భర్తల మధ్య అత్తమామలు గొడవలు సృష్టించారని శ్రావణి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు ఈ విషయమై పలుమార్లు కుల పెద్దలు పంచాయతీ పెట్టి ఇద్దరికీ సర్ది చెప్పి పంపించారు అయితే తనపై అనుమానం పెంచుకున్న భర్త అత్తమామలు వేధిస్తూ నన్ను చంపడానికి కుట్ర చేస్తున్నారని పలుమార్లు తల్లిదండ్రులకు ఫిర్యాదు చేసిందని తరచూ వేధించడంపై కళ్యాణదుర్గం పట్టణ పోలీసులకు కూడా ఫిర్యాదు చేసింది ఫిర్యాదును పోలీసులు మ-రోరకంగా మార్చి నా భర్త అత్తమామలకే అనుకూలంగా పోలీసులు వ్యవహరించారని శ్రావణి కన్నీరు మున్నీరుగా విలపించింది తన కడుపులో ఉన్న బిడ్డతో పాటు తాను ఈ లోకం నుండి వెళ్లిపోతున్నానని కనీసం నా మొదటి బిడ్డ కైనా న్యాయం చేయాలని చేతులు జోడించి మొక్కుతున్నానని కుల పెద్దలు పోలీసుల ద్వారా కూడా నాకు న్యాయం జరగలేదని ఈ ప్రభుత్వంలో కూడా ఇక నాకు న్యాయం జరగదా అని ప్రశ్నించింది ఇవన్నీటిని తన ఫోన్లో వాయిస్ రికార్డ్ చేసిన శ్రావణి గురువారం సాయంత్రం తన పుట్టినింట్లో ఉరేసుకుని తను వుచాలించింది శ్రావణి తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ యువరాజు తెలిపారు మృతురాలు ఆరోపించినట్టుగా తాము నిర్లక్ష్యం చేయలేదని వారి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు కేసు నమోదు

## మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-స్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

## భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాంతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com